వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 11 అక్టోబర్ 2023

## కొండచిలువ కలకలం



ఖాజీపేట అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఖాజీపేట మండలంలోని ఖాజీ పేట టౌన్‌లో గల మసీదు వద్ద మంగళవారం భారీ కొండ చిలువ కలకలం సృష్టిం చింది. ఖాజీపేట మసీదు ప్రాంతంలోకి వచ్చిన కొండచిలువను చూసి కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. ఆ దారిన వెళు తున్న స్థానికులు 15 అడుగుల కొండచిలువను చూసి భయంతో పరుగులు తీశారు. మసీదు వద్ద కొండచిలువ ఉందన్న సమాచారం అందుకున్న పోలీసు, అటవీశాఖ అధికారులు చాకచక్యంతో కొండ చిలువను పట్టుకుని అడవిలో వదిలేశారు.

## 1137 బస్తాలు రేషన్ బియ్యం స్వాధీనం



కడప క్రైం, అక్టోబరు 10, ప్రభాతవార్త:

రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి షేక్ మాసుం బాషా ఆదేశాల మేరకు మంగళ వారం ఉదయం కడప విజిలెన్స్ అధికారులు సిద్దవటం సీఎస్‌డీటీలతో కలిసి సి.కె.దిన్నె మండలం నందు రాయచోటి వెల్లే లారిని తనిఖీ చేశారు. అందులో 1137 బస్తాలు రేషన్ బియ్యాన్ని లారీని పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు. బియ్యం, వాహనం రూ.26,51,213 విలువ చేస్తుందని తెలిపారు. ఈ తనఖీలో విజిలెన్స్ అధికారులు ఇదురుబాషా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాల గంగాదర్‌రెడ్డి, ఏవో జి.శ్రీనివాసులు, ఏజీ మైన్స్ డి.రంతు బాషా, పీసీ కృష్ణా నాయక్, పీసీ 1979 మరియు ఊటుకూరు-2 వీఆర్వో అయిన మర్రి అయ్యవారయ్య పాల్గొన్నారు. కడప రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ షేక్ మాసంబాషా మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమంగా సేకరించి కొనుగోలు చేసిన, నిల్వ ఉంచినా, అమ్మినా నేరమని వారిపై కఠినమైన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### జగనన్న ప్రభుత్వంలో

# ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు పెద్దపీఠ



కడప అక్టోబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ఎస్సి, ఎస్టీ, బిసి,మైనారిటీలకు పెద్ద పీఠ వేసి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...5/2 డివిజన్ కార్పొరేటర్ బండి జయమ్మ, ఇంచార్జి బండి ప్రసాద్ ఆధ్వర్యంలో అశోక్ నగర్ సచివాలయం-2 పరిధిలోని అశోక్ నగర్ వీధి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నిం టినీ తిరిగారు. ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందు తున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశిం చారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్య మంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీల కతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, ఇతర కార్పొరేటర్లు నాగేంద్ర ప్రసాద్, నగర వైసిపి అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి నాయకులు జయ చంద్రా రెడ్డి, అరీఫుల్లా, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పసుపులేటి మనోజ్ కుమార్, నాయకురాళ్లు టివి సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, విజయకుమారీ, కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎంల పనితీరుకు ఎఫ్ఎల్‌సి ప్రక్రియ ముఖ్యం

## త్వరలో ఈవిఎంల ఎఫ్ఎల్‌సి కార్యక్రమం : కలెక్టర్ విజయ్ రామరాజు



కడప అక్టోబర్ 10, ప్రభాతవార్త

త్వరలో నిర్వహించనున్న ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ (ఎఫ్.ఎల్.సి) కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరవ్వాలని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ వి. విజయ్‌రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్‌సి ప్రక్రియ విధానంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. ఈవీఎంల పనితీరుకు సంబంధించి ఎఫ్.ఎల్.సి ప్రక్రియ ముఖ్యమైన అంశమని.. ఈ ప్రక్రియ నిర్వహణ సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. అందుకోసమే ఆయా పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరవ్వాలన్నారు. ఎఫ్ఎల్సి కి సంబంధించి ఎలక్షన్ కమిషన్ నుంచి షెడ్యూల్ రాగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందిస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈవిఎం స్టేటస్ విషయానికి వస్తే.. 6021 (23శాతం) బియూలు, 5501 (12శాతం) సీయూలు, 5952 (12శాతం) వివి ప్యాట్ లు ఉన్నాయని వాటన్నింటినీ కూడా ఇప్పటికే పూర్తిగా స్కాన్ చేయడం జరిగిందన్నారు. బియు, సియులకు అన్నింటికీ కూడా యాక్సెప్టెన్సీ టెస్ట్ కూడా పూర్తి చేశామన్నారు. ఈవీఎంల ఎఫ్ఎల్ సి తర్వాత రాండమైజేషన్ చేస్తామని, వాటి భద్రత అంశంలో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ కూడా నిర్వహిస్తామని చెప్పారు. ఆ సందర్భంగా ఈవీఎం లకు సంబంధించి రాజకీయ పార్టీలకు ఏవైనా సాంకేతిక పరమైన సందేహాలు ఉన్నా.. సంబంధిత బెల్ ఇంజనీరింగ్ అధికారులు నివృత్తి చేయడం జరుగుతుం దన్నారు. జిల్లాలో నిర్వహించే ఎఫ్ఎల్ సి విధానాన్ని వెబ్ కాస్టింగ్ ద్వారా ఎలక్షన్ కమిషన్ కూడా ప్రత్యక్షంగా పరిశీలిస్తుందన్నారు. రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్ ప్రక్రియలో భాగంగా మండల, డివిజన్ స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించిన పిదప... జిల్లాలో కొత్తగా కొన్ని పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని, పోలింగ్ స్టేషన్ల లొకేషన్ మార్పు, పోలింగ్ స్టేషన్లకు పేరు మార్పు, మెర్జింగ్ అండ్ డిలీషన్‌లకు సంబందించి ఎలక్షన్ కమిషన్‌కు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఓటరు జాబితా అంశానికి సంబంధించి రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదులను వందశాతం పరిశీలన పూర్తి చేశామన్నారు. ఫామ్ 6, 7, 8 లపై ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని చెప్పారు. జంక్ క్యారెక్టర్స్ కింద 0 డోర్ నెంబరు, ఒకే ఇంటిలో 10 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న వాటిని కూడా పరిశీలించి తొలగించామన్నారు. సంబంధిత సమాచారాన్ని కూడా ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధు లకు తెలియజేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 27న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ ఉంటుందని.. కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో ఓటరు జాబితా పరిశీలన, పోలింగ్ స్టేషన్ల ప్రతిపాద నల ప్రక్రియలన్ని పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు వెలిబుచ్చిన వివిధ అంశాలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.హరి ప్రసాద్ (తెదేపా), సగిలి గురప్ప (బీఎస్పీ), జి. లక్ష్మణ్ రావు, శశిభూషన్ రెడ్డి (బిజెపి), ప్రసాద్ గౌడ్ (కాంగ్రెస్), డా.బి శ్రీనివాసులు (ఆప్), మల్లికార్జున (వైసిపి) మల్లికార్జున, జ్ఞానేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష

## వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి రూరల్, అక్టోబరు 10, ప్రభాతవార్త

దేశానికే ఆదర్శంగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తోందని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపాలిటీలోని బండ్లపెంట దర్గా పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం సందర్శనలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషాతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. శిబిరంలో ఓపీ నమోదు కేంద్రం, రోగులను వైద్యులు పరీక్షించి కేంద్రాల, రక్త పరీక్షలు నిర్వహించే కేంద్రం, మందులు పంపిణీ కేంద్రాలను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారిగా రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి అవసరమైన వారికి వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమన్నారు. వైద్య పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా అందజేసి ఇంకా మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో కొండయ్య, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, సీనియర్ నాయకులు జమాల్ ఖాన్, వైస్ ఛైర్మన్ ఫయాజర్ రెహమాన్, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తబ్రేజ్ ఖాన్, కౌన్సిలర్లు పద్మావతి, ఆసీఫ్, అలీఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, ఫయాజ్ అహ్మద్, సుగవాసి శ్యాం, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జి బాబు, ఇర్షాద్, కోఆప్షన్ సభ్యులు అయ్యవారురెడ్డి, హాజరత్ ఖాదర్ వలీ, ముదిరాజ్, యువసేన జిల్లా కార్యదర్శి విక్కి దేవేంద్ర, జావీద్, అమీర్, వైద్యాధికారులు డా.మహేశ్వర రాజు, డా.ప్రసాద్, ఎంపీహెచ్ఈవో ప్రసాద్ బాబు, యాదవ్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆశయాలకు తూట్లు

- ఉపాధిని కోల్పోతున్న పల్వరైజింగ్ మిల్లుల యజమానులు
- కొందరికి ఆదాయ మార్గాలు



ఓబులవారిపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త

ఏపీ ఎండీసీ సంస్థను నమ్ముకొని దాదాపు 200 మిల్లులు నిర్మించడం జరిగింది. గతంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు స్థానికులకు 60శాతం ఎక్స్‌పర్టర్లకు 40శాతం ముగ్గురాయిని సరఫరా చేయాలని నిబంధనలు ఉండేవి. రాను రాను టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానికులకు ఇవ్వకుండా నిలుపుదల చేయడంతో పాటు ఎక్స్‌పర్టర్లను అందలం ఎక్కించారు. అయితే రాను రాను పల్వరైజింగ్ యజమానులు మెయింటెనెన్స్ చేయలేక, ముగ్గురాయి సరఫరా లేక వ్యాపారాలు సన్నగిల్లాయి. కొన్ని మిల్లులు మూత దశకు చేరుకొని వందలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. పల్వరైజింగ్ యజమానులు చేసి ఆ రాయిని పౌడర్ చేసి ఇతర దేశాలు, రాష్ట్రాలకు ఎగుమతి చేస్తే కొంత వరకు నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించినట్లవుతుందని అప్పట్లో వై.యస్. రాజశేఖర్‌రెడ్డి ఈ పథకాన్ని అవలంబించారు. కానీ ఆయన ఆశయాలకు తూట్లు పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలు సకాలంలో ముగ్గురాయిని అందించలేకపోవడంతో మిల్లుల యజమానులు అప్పుల బాధతో కుంగిపోతున్నారు. ఇదే అదునుగా కొంత మంది బినామీ పేర్లతో కొన్ని మిల్లులను అగ్రిమెంట్ చేయించుకొని బినామీ డీవోలు ముగ్గురాయిని కొనుగోలు చేసి ఒక ఎక్స్‌పర్ట్ కంపెనీకి విక్రయిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ రాయిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల అధికారులు సీసీ కెమెరాలను కాదని అక్రమంగా తరలించిన ముగ్గురాయిని ఈ ఎక్స్‌పర్ట్ కంపెనీకి తరలించి అధిక లాభాలు పొందినట్లు పలువురు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఏది ఏమైనా ఏపీఎండీసీ అధికారుల పర్యవేక్షణ లోపం పరిరక్షణ లోపాలు ఉండడంతో అందినకాడికి అక్కడ పనిచేసే వారికి సహకరిస్తున్న కొంత మంది ద్వారా చిన్న వ్యాపారులు ఈ అక్రమార్జనకు తెరలేపుతున్నారు. 2014లో ఒక మిల్లు ఏ గ్రేడ్ ఖనిజాన్ని చోరీ చేయడంతో ఆ మిల్లును సీజ్ చేసి పెద్ద సమస్యగా మారడంతో హామీల వల్ల ఆ మిల్లు యజమానుల వల్ల మంగంపేట వ్యాపారులు చెడ్డపేరును మూటగట్టుకున్నారని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ముగ్గురాయిని సరఫరా చేయించి ఆ ముగ్గురాయి పౌడర్ గా మార్చి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని పల్వరైజింగ్ యజమానులను, అధికారులను పలువురు కార్మికులు, కూలీలు కోరుతున్నారు.

### వచ్చే ఎన్నికల్లో

# సీఎం జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

## మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అహంకారం పెరిగి పరిపాలన మరిచి పోయారని రాబోయే ప్రనజా క్షేత్రంలో ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని రమేష్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో మంగళవారం రమేష్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటమి భయంతోనే జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో ఆరు లక్షల కోట్ల అవినీతి జరిగిం దంటూ సీఎం జగన్‌తో సహా వైసీపీ నేతలు అంతా నోరు నెత్తి బాదు కున్నారు. కానీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా 60 రూపాయల అవినీతిని కూడా నిరూపించుకోలేకపోయారని తెలిపారు. వైసీపీ పాలనలో నేరస్థులు బయట తిరుగుతున్నారు. నిరపరాదులు చెరసాలలో ఉంటున్నారని ఈ అరాచక పాలనకు కాలం చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి విలయతాండవం చేస్తోం దన్నారు. వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని రమేష్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. రేపటి నుంచి ప్రతి గ్రామంలో కూడా చంద్రబాబు నాయుడును అన్యాయంగా రాజ మహేంద్రవరం జైలులో ఉంచారన్న విషయంపై నిరసన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షులు ఖాదర్‌వలీ, సర్పంచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు వైసిపి నేతలతో ఎంపి మిథున్‌రెడ్డి భేటీ

## సిఎం క్యాంపు కార్యాలయంలో చర్చలు



రాజంపేట అర్బన్, అక్టోబరు 10 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో ఉన్న విభేదాలను పరిష్కరించేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి దృష్టి సారించారు. మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయంలో రైల్వే కోడూరు నేతలతో వారు భేటీ అయ్యారు. రైల్వేకోడూరులో సిట్టింగ్ ఎమ్మెల్యే కొరముట్లకు వ్యతిరేకంగా కొందరు నేతలు వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. మరి కొందరు నేతలు అంతర్గత సంభాషణల్లో మరలా కొరముట్లకు అవకాశం ఇస్తే పార్టీ విజయావకాశాలు కష్టతరంగా మారతాయని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు ఎంపి కూడా ఈ వ్యవహారంపై చర్చలు జరిపారు. ఒకదశలో ఇద్దరు, ముగ్గురు కీలక నేతలు పార్టీని వీడేందుకు కూడా ఒక్కడుగు ముందుకు వేసిన విషయం పార్టీ అధిష్టానం గుర్తించింది. ఈ నేపథ్యంలో మిథున్‌రెడ్డి సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీని వాసులు, రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, హేమనవర్మ, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు తెలిసింది.

# కేసీ కాలువకు నీరు విడుదల





దువ్వూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:

మండల పరిధిలో కేసీ కాలువ ఆయకట్టు కింద సాగు చేసిన ఆరుతడి పంటలకు మంగళవారం రాజోలి వద్ద 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఏఈ జమాల్‌వల్లీ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు కేసీ కాలువ కింద రైతులు ఆరుతడి పంటలైన జొన్న, మినుము, మొక్కజొన్న పంటలు సాగు చేశారు. అయితే వారం రోజులుగా ఎండలు ఎక్కువ కావడంతో పంటలు ఎండిపోయే దశకు చేరడంతో రైతులు కేసీ కాలువ అధికారులకు నీరు వదలాలని కోరారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దృష్టికి తేగా రైతులు, ప్రజా ప్రతినిధులు తెచ్చారు. కుందూ నదిలో అందుబాటులో ప్రవహిస్తున్న నీటిని మంగళవారం 400 క్యూసెక్కులు మళ్లించినట్లు తెలిపారు. ఈ నీరు కాలువలో 4, 5 రోజులు మాత్రమే ప్రవహిస్తాయని అవసరమైన రైతులు ఆరుతడి పంటలకు ఉపయోగించుకోవాలన్నారు.

-: లోపలి పేజీల్లో :-

ఆర్ఓబి, ఆర్‌యూబి పనులను వేగవంతం చేయండి : కలెక్టర్ 2లో
పట్టపగలే తలుపులు పగులగొట్టి రూ.5లక్షలు చోరీ 2లో
చంద్రబాబు బెయిల్ కోసం రమేష్‌రెడ్డి సర్వమత ప్రార్థనలు 4లో

# సబ్‌స్టేషన్‌లో షార్ట్ సర్క్యూట్

## - ఎగిసిపడిన మంటలు



రామాపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త

రామాపురం మండలం సోరకవాండ్లపల్లె విద్యుత్తు సబ్ స్టేషన్‌లో మంగళవారం రాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. అక్కడున్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి పరుగులు తీశారు. సబ్‌స్టేషన్ నుంచి రాయచోటి నియోజకవర్గం చుట్టుపక్కల 47 సబ్ స్టేషన్లకు ఇక్కడి నుంచే విద్యుత్తు సరఫరా అవుతుంది. సురకవాండ్లపల్లె సబ్‌స్టేషన్‌లో సార్ట్‌సర్క్యూట్ వల్ల విద్యుత్తు శాఖాధికారులు యుద్ధ ప్రాతిపదికన కొన్ని ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా అందించారు. సబ్‌స్టేషన్లో భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## డయల్ యువర్ డిఎం

మైదుకూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త

మైదుకూరు డిపో నందు గురువారం అనగా 12 అక్టోబర్ 2023 వ తేదీన ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం మైదుకూరు డిపో మేనేజర్ వారి కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. కావున సమస్యలు వచ్చిన ప్రయాణీకులు ప్రజలు పైన తెలిపిన సమయంలో 99592 25781 ఈ నెంబర్‌కు డయల్ చేసి సమస్యను తెలుపవలసిందిగా ఒక ప్రకటనలో కోరారు.

## ఉపాధి సిబ్బందికి సన్మానం

అట్లూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండల పరిషత్ ఆవరణము లోని శ్రీశక్తి భవనం నందు మంగళ వారం. బదిలీపై వెళుతున్న ఉపాధి హామీ ఏపిఓ పార్వతమ్మ, టిఏ లు శేఖర్. ఓబుల్ రెడ్డి. చెన్నయ్య. కంప్యూటర్ ఆపరేటర్ విజయ్‌కు ఎంపీడీవో సుజాతమ్మ. మండల వైసీపీ నాయకుడు పోతిరెడ్డి. ఘనంగా సన్మా నించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏపీ ఓ పార్వతమ్మ మూడు సంవత్సరాల నుండి ఉపాధి పని దినాల్లో జిల్లాలో ముందు వరుసలో అట్లూరు మండలాన్ని నిలబెట్టడంలో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ పాత్ర ఎంతగానో ఉందన్నారు. బదిలీపై వెళ్తున్న మండలాల్లో కూడా పనిచేసి మండలానికి మంచి పేరు పొందాలని వారు ఆకాం క్షించారు. అనంతరం ఎంపీడీవో సుజాతమ్మకు. పోతిరెడ్డికి రెడ్డయ్యకు బదిలీపై వెళ్తున్న సిబ్బంది సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సత్తిబాబు పీఆర్ ఏఈ సుధాకర్. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌నంటూ డబ్బు వసూలు

– కడప వన్‌టౌన్‌లో నిందితుడిపై కేసు నమోదు

కడప క్రైం, అక్టోబరు 10, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం రామచంద్రాపురం గ్రామం పాయలకుంట్లకు చెందిన బిల్లా నాగేశ్వరరావు తాను కడప మున్సిపల్ అసిస్టెం ట్ కమిషనర్‌నంటూ కొంత కాలం అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడు. చిన్నతరహా వ్యాపార సంస్థలు, దుకాణాల వద్దకు వెళ్లడం తాను కడప మున్సి పల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి వచ్చానంటూ షాపులకు సంబంధించి పన్నుల నగరపాలక సంస్థకు కట్టడం లేదని, కొన్ని నెలల నుంచి పెండింగ్‌లో ఉన్నాయంటూ వారిని మభ్యపెట్టడంతో పాటు వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అమీన్‌పీర్ దర్గా రోడ్డులో నివాసం ఉంటున్న బీకేఎం వీధిలో సూపర్‌మార్కెట్‌ను నిర్వహిస్తున్న షేక్ అబ్దుల్ వాహిద్ దగ్గరకు వెళ్లిన నిందితుడు అతని వద్ద నుంచి రూ.8455 వసూలు చేశాడు. ఇలా ఇతర ఇద్దరి నుంచి డబ్బులను వసూలు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

## విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

ఒబులవారిపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్ వీధిలో ఖాసీం సాహెబ్ అనే వ్యక్తి ఇంటిలోని సామగ్రి మంగళ వారం తెల్లవారుజామున విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు వీఆర్వో హారి తెలిపారు. ప్రమాద ఘటన పై వివరాలు సేకరించి తహసీల్దా రుకు నివేదిస్తామన్నారు. దాదాపు రూ.2 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని ఆయన రెవెన్యూ అధికారులను కోరారు.

## ప్రమాదపు అంచుల్లో విద్యారంగం : ఎస్టీయు

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 10ప్రభాతవార్త:



జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి) అమలు కారణంగా ప్రభుత్వ విద్యారంగం ప్రమాదపు అంచుల్లో ఉందని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి. రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ళలోని ఎస్టీయు భవన్‌లో ఎన్ఇపి అమలుపై పోరుమామిళ్ళ మండల శాఖ అధ్య క్షుడు ఎ. జయరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో రమణా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి వర్గాలకు చెందిన పిల్లలకు ఒకటి నుండి ఐదవ తరగతుల వరకు ప్రాథమిక విద్య అందుబాటులో ఉండాలని ప్రతి ఆవాప్రాంతంలో కిలో మీటరుకు ఒక ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం పాఠశాలల విలీనప్రక్రియను ఉపసంహ రించుకునేలా జివో నెం.117ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు బాలరాజు, రాష్ట్ర కౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, జిల్లా ఉపా ధ్యక్షుడు విజయభాస్కర్, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, కుళ్లాయప్ప, నారాయణరెడ్డి, రీజనల్ కన్వీనర్ పుల్లయ్య, వెంకటరెడ్డి, మండల ప్రధాన ఆర్థిక కార్యదర్శులు శ్రీనివాసులు, అబ్దుల్ హుస్సేన్ పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్లపై ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్పీ సమీక్ష

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 10, ప్రభాతవార్త



దసరా సందర్భంగా ప్రొద్దుటూరులోని అమ్మవారిశాల, శివాలయం, చెన్న కేశవ స్వామి ఆలయం, రాజరాజేశ్వరి ఆలయం ఇతర ఆలయాల కమిటీ సభ్యులతో మంగళ వారం ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఆలయం లోనూ పటిష్టమూన క్యూ లైన్లు, లైటింగ్, కంట్రోల్ రూం, మైక్ అనౌన్స్‌మెంట్ వాలంటీర్లు తదితర ముఖ్యమైన ఏర్పాట్లు చేసుకొని దర్శనానికి వచ్చే భకక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. పోలీసులు అందరూ కలిసి ప్రొద్దుటూరులో దసరా ఉత్సవాలు ఘనం గా జరిగేలా చేయాలని ఆమె కోరారు. సమావేశంలో వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు, ప్రొద్దుటూరు టౌన్ సీఐలు పాల్గొన్నారు.

## జలజీవన్ పనులు ప్రారంభించిన సర్పంచ్



పెండ్లిమర్రి, అక్టోబరు 10, ప్రభాతవార్త

మండలంలోని చెర్లోపల్లె గ్రామ పంచాయతీ పగడాలపల్లి గ్రామంలో జల జీవన్ మిషన్ కింద మంజూరైన మోటారు ట్రాన్స్‌ఫార్మర్‌ను సర్పంచ్ సంగటి గంగిరెడ్డి, గ్రామస్థులు, పగడాలపల్లి గ్రామంలో ప్రారంభించారు. జలజీవన్ మిషన్ కింద మంజూరైన అధికారులకు నాయకులకు విద్యుత్తు అధికారులకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ప్రజలు దన్యవాదాలు తెలిపారు.

## పట్టపగలే తలుపులు పగులగొట్టి రూ.5లక్షలు చోరీ

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండల కేంద్రం కొత్తూరు గ్రామంలోని అనంత వేణుగోపాల్ ఇంటిని పట్టపగలే తలుపులు పగలగొట్టి ఇంట్లో ఉన్న 5 లక్షల నగదు చోరీ జరిగినట్లు చోరీకి గురైన బాధి తులు హొటల్ వేణు గోపాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. వివరాల్లో కెళితే మఠం టౌన్ నందు ఓ చిన్న పాటి హొటల్ నిర్వహించుకుంటున్న వేణు గోపాల్‌తో పాటు కుటుంబ సభ్యులు హొటల్ పనిలో నిమగ్నమై ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు పట్టపగలే తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు వారు తెలిపారు. ఐదు లక్షలు నగదు తోపాటు, ఆరు తులాల బంగారు కూడా అపహ రించుకు పోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సంఘటన స్థలాని పరిశీలించి, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం రప్పించి ముమ్మరంగా దొంగతనం పై ఆరా తీస్తున్నారు, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## వేంపల్లె షరీఫ్ కథా సాహిత్యంపై పీహెచ్‌డీ పరిశోధన

కడప వైద్యవిభాగం, అక్టోబరు 10, ప్రభాతవార్త:



కడప జిల్లా వేంపల్లెకు చెందిన సీనియర్ కథా రచయిత డా.వేంపల్లె షరీఫ్ సాహిత్యం, యోగి వేమన యూని వర్శిటీలో పీహెచ్‌డీ పరిశోధనకు ఎంపికైంది. పాతికేళ్లుగా సాహిత్య సృజన చేస్తున్న షరీఫ్ ఇప్పటి దాకా ఏడు పుస్తకాలు రచించారు. వాటిలో జుమ్మా, టోపీ జబ్బార్, తియ్యని చదువు పుస్తకాలు ప్రసిద్ధ మైనవి. జుమ్మా కన్నడ, ఇంగ్లీషు బాషల్లోకి అనువాదమై అక్కడ కూడా ఆధరణ పొందింది. ఈ మేరకు ఈయన రచనలను పీహెచ్‌డీ పరిశోధనలకు ఎంపిక చేసినట్లు యూనివర్శిటీ నుంచి సమాచారం అందింది. షరీఫ్ సాహిత్యంలో సామాజిక, సాంస్కృతిక అంశాలు ఎలా ఫలించాయో ఈ పరిశోధనల్లో విశ్లేషణ చేయనున్నారు. ఈ సందర్భంగా రచయిత షరీఫ్, వైస్ ఛాన్సలర్ చింతా సుధాకర్‌కు, రిజిస్ట్రార్ ఆచార్య వైపీ వెంకట సుబ్బయ్యకు పరి శోధన పర్యవేక్షకులు ఆచార్య తప్పెట రామ ప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల ఆరోగ్య సంరక్షణే ముఖ్యం

ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి

మైదుకూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త



పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే ముఖ్యమని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘు రామిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. మైదుకూరు మండలం మిట్టమాను పల్లెలో మంగళవారం జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమ తీరుతెన్నులను ఆయన పరిశీలించారు. అనంతరము అక్కడికి వచ్చిన ప్రజలను వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసినదిగా వైద్యులను, అధికా రులను ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. గత నెల 30వ తేదీన ప్రారంభమైన ఈ క్యాంపు నిర్వహణ అక్టోబర్ 10వ తేదీ వరకు కొనసాగుతుం దన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంట్లో అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసరమైన వారికి మందులు అత్యవసరమైతే రిఫరల్ ఆసుపత్రులలో ఇన్ - పేషెంట్‌గా వైద్య సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు రఘురామిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ మూలే సుధాకర్ రెడ్డి, ఏ.వి. సుబ్బారెడ్డి, మల్లికార్జున రెడ్డి, సాంబశివారెడ్డి, మదీనా దస్తగిరి, అధికారులు మండల రెవెన్యూ అధికారి అనురాధ, మండల అభివృద్ధి అధికారి రమణారెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యవంతులు కావాలి

మైదుకూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలందరు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులు కావాలనే దృక్పథంతో మెరుగైన వైద్యం కొరకు మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టారని మైదుకూరు శాసన సభ్యుల రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్రెడ్డి ప్రస్తావిస్తూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్ప ముతో ఈ మహత్తరమైన కార్య క్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత వారికే దక్కు తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రక్తపోటు మధుమేహ పరీక్షల తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి నయం కానీ దీర్ఘకాల వ్యాధులు కూడా నయం చేసుకొని అవకాశం ఉందన్నారు. దిగువ మధ్య తరగతి ప్రజలకు ఇదొక వరం లాంటిదని వారు తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది ని, వారి సేవలను ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా అవసరమగు అన్నీ పరీక్షలు చేయించుకొంటూ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి రామ గోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారా యణరెడ్డి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి ఎంపీడీవో వెంగమునిరెడ్డి, డిప్యూటీ తహసిల్దారు జాన్సన్ వివిధ పంచాయతీల సర్పంచులు, బి.మఠం, పలుగురాళ్లపల్లె వైద్యాధి కారులు, సిబ్బంది వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా సుబ్రమణ్యం



ప్రొద్దుటూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ అడ్వకేట్ పి సుబ్రహ్మణ్యం నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు సిసి భూషణ్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఆయన సుబ్రహ్మణ్యంకు నియామక పత్రాన్ని అందించారు అందించారు గతంలో బిజెపి ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులుగా పార్టీ అభివృద్ధికి కృషిచేసిన సుబ్రహ్మణ్యంకు జిల్లా స్థాయిలో కార్యదర్శిగా నియమించడం బిజెపి శ్రేణులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా నియమించిన బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డికి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే కాక జిల్లా స్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం మరింత శ్రమిస్తానని ఆయన తెలిపారు.

## వేతనాల కోసం ఎన్నాళ్లీ ఎదురుచూపులు

ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు నెలనెలా వేతనాల కోసం ఎదురు చూపులు ఎప్పుడు తప్పుతాయో అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబరు 10వ తేదీ కావస్తున్నా ఇప్పటివరకు వారి ఖాతాల్లో జీతాలు జమ కాలేదన్నారు. ప్రతినెల ఇదేవిధంగా వేతనాలు ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూడడం వారికి తప్పేలా లేదన్నారు. ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగులకు తొలుత జీతాలు జమ చేయకుండా కాలయాపన చేయడం వలన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఇంటి అద్దె, పాల బిల్లు, నిత్యావసరాల కొనుగోలు కోసం వారు అప్పులు చేసి తేవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారు ఈఎంఐ సకాలంలో చెల్లించకపోవడం వలన అధిక వడ్డీలు వస్తున్నాయని పరిస్థితి ఇలాగే కొనసాగితే వారు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు.సకాలంలో జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ప్రభుత్వ కర్తవ్యమని, ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగులకు జీతాలే చెల్లించలేని ప్రభుత్వం ఇక ప్రజలకేం చేస్తుందని రాష్ట్ర ప్రజలు , రాష్ట్రేతర ప్రజలు చర్చికోవడం బాధాకరమన్నారు .

## ఆర్ఓబి ఆర్‌యూబి పనులను వేగవంతం చేయండి

కడప అక్టోబర్ 10, ప్రభాతవార్త



"గతిశక్తి" ద్వారా ప్రభుత్వం చేపడుతున్న ఆర్ఓబి/ఆర్ యూబి నిర్మాణ పనులకు సంబంధించి.. అనుబంధ శాఖలు వారి పరిధిలోని ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ వి.విజయ్ రామ రాజు.. జిల్లాలోని పలు ప్రధాన మార్గాల్లో చేపడుతున్న ఆర్ఓబి/ఆర్ యూబి నిర్మాణ పనులకు సంబంధించి.. రైల్వే, ఆర్ అండ్ బి, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 10 ప్రధాన మార్గాల్లోని రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రభుత్వం చేపట్టనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్/ రైల్వే అండర్ బ్రిడ్జీల నిర్మాణం కోసం అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ఎలాంటి పెండింగ్ లేకుండా వారి పరిధిలోని ప్రక్రియ లన్నిం టినీ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ, రోడ్ డిపార్ట్‌మెంట్ యజమాన్యం, విద్యుత్ శాఖలు ఫీల్డ్‌లో (ప్రారంభ, మధ్యస్థ, ముగింపు పాయింట్లు గ్రౌండ్‌లో గుర్తించడం) అలైన్‌మెంట్‌ను గుర్తించడం ద్వారా.. రైల్వే శాఖ ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌ను ధృవీకరించడానికి రైల్వేతో పాటు ఫీల్డ్ జాయింట్ ఇన్‌స్పెక్షన్ పక్కాగా నిర్వహించాలన్నారు. రైల్వేలు భూసేకరణ కోసం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, యుటిలిటీ షిఫ్టింగ్ అంచనాలను తెలియ జేయాల్సి ఉంటుందని, భూసేకరణ తర్వాత, సంబంధిత రహదారి శాఖ యజ మాని రెవెన్యూ శాఖ నుండి భూమిని స్వాధీనం చేసుకుని రైల్వే శాఖకు అప్పగిం చడం జరుగుతుందన్నారు. రైల్వే శాఖ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం యుటిలిటీల షిఫ్టింగ్ అనేది పూర్తవు తుందన్నారు. ఈ ప్రక్రియలన్నింటినీ అనుబంధశాఖలైన ఆర్ అండ్ బి, భూ సేకరణ (రెవెన్యూ), పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్, ఏపీ ఎస్పీడిసిఎల్, బీఎస్ఎన్ఎల్ సమన్వయంతో.. ప్రతిపాదిత పనుల నివేదికలను ఎలాంటి సమస్యలు లేకుండా సమర్పించాలన్నారు. భూసేకరణలో భాగంగా భూమి కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. సమావేశంలో కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ వీరన్న, ఏపీఎస్పీ డిసిఎల్ ఎస్ఈ రమ ణయ్య, అండ్ బి డిఇ మాధవి, బీఎస్ఎన్ఎల్, రైల్వే, ఆర్టిపిపి ఇంజనీర్లు, రెవెన్యూ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తనకు తెలియకుండా అజెండా ప్రవేశపెట్టారు

సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 10, ప్రభాతవార్త



పంచాయతీ సర్పంచ్ అయిన తనకు తెలియకుండా అజెండాను తయారు చేసి సభలో ప్రవేశపెట్టారని మండల పరిధిలోని కొత్తపల్లి మేజర్ పంచాయతీలో మంగళ వారం జరుగుతున్న సర్వసభ్య సమావేశాన్ని సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి బహిష్కరించారు. సమావేశం నుండి తన సభ్యులతో కలిసి బయటకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ అజెండా తీర్మానాలు సరి లేకపోవడంతో సర్వసభ సమావేశం వాయిదా వేయలని అడిగామన్నారు. దీంతో డిపిఓ ప్రభాకర్ రెడ్డి మెజార్టీ సభ్యులు తీర్మానం మేరకు సమావేశం నిర్వహించవచ్చని తెలిపారన్నారు. పంచాయతీ పరిధిలో జరుగు తున్న జగనన్న కాలనీ పనులకు సంబంధించిన ట్యాంకర్లతో సరఫరా చేసే వ్యక్తికి నీటి సరఫరా బిల్లులను అజెండాలో చేర్చుకపోవడం అన్యాయమని, జగ నన్న కాలనీలో పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని చెప్పినా వినిపించు కోలేద న్నారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి వార్డు సభ్యులను ప్రలోభాలకు గురిచేసి తాను చెప్పిందే జరగాలని పంచాయతీలో నియంతలా వ్యవహరిస్తు న్నారన్నారు. పంచాయతీ అభివృద్ధి పథంలో నడిపించే మమ్ములను ప్రోత్సహించాల్సింది పోయి అభివృద్ధికి అడ్డంగా నిలిచారన్నారు. స్థానిక ప్రకాష్‌నగర్ కాలనీలో కాలనీని బృందావనంగా చేస్తానని చెప్పి రూ.3.5 కోట్ల సొంత నిధు లతో రోడ్లు కాలువలు నిర్మిస్తానని చెప్పి పంచాయతీ అజెండాలో ఆ బిల్లులను చేర్చడం ఎంతవరకు సమంజసం అన్నారు. పంచాయతీ ప్రజ లకు సేవ చేయా లని ప్రాణాలకు తెగించి 2014, 19 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని, రాజకీయాల్లో అన్నీ ఒడిదుడుకులు ఎదుర్కొని వచ్చి ఇక్కడ నిలబడ్డానని ఎవరికి భయపడి తలొగ్గే ప్రసక్తి లేదని చెప్పారు. కొనిరెడ్డి కుటుంబం పదిమంది కడుపు నింపిందే కానీ కడుపు కొట్టలేదన్నారు. ఆ విషయం ఎంపీ అవినాష్ రెడ్డికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలు సన్నారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలన్నారు.

## బాబుతో నేను కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి



ప్రొద్దుటూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త

బాబుతో నేను అంటూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను ప్రజలకు వివరిస్తూ ప్రొద్దుటూరు పట్టణంలోని 39 వార్డ్ హనుమాన్ నగర్ లో ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావిత్రమ్మ, బిసి నాయకుడు బొర్రా రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, రెడ్డి మౌనిక, శంకరయ్య, పోసా వెంకటరాముడు, శివశంకర్, కుండా లక్ష్మయ్య, వెంకటేష్. కుండా శంకరయ్య, గజ్జల గోవర్ధన్, 37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, గౌతమ్ బోయిన గోపీనాథ్,ప్రొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, గుర్రం దావీదు, పూల వెంకటేష్, భోగాల లక్ష్మీనారాయణమ్మ, 40 వార్డ్ లక్ష్మీదేవి, మధుబాబు రాష్ట్ర దేవాంగ కమిటీ సభ్యుడు, పెన్నా నగర్ మజీద్, మెరువా మూర్తి,14వ వార్డు మస్తాన్ గోలే, చంద్రశేఖర్, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దిన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, అమృత నగర్ పాల సుబ్బరాయుడు, మోత్కూరు వెంకటసుబ్బయ్య, దొరసానిపల్లె ఇంజేటి నాగయ్య మొదలగు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## డాక్టర్ నరాల రామారెడ్డికి గడియారం సాహిత్య పురస్కారం

వైవీయూ అక్టోబర్ 10, ప్రభాతవార్త



ప్రసిద్ధ అవధానకవి డా. నరాల రామారెడ్డి 'మహాకవి' డా. గడియారం వేంకట శేషశాస్త్రి 42వ సాహిత్య పురస్కారానికి ఎంపికయినట్లు రచన సాహిత్య వేదిక కార్యదర్శి డా. భూత పురి గోపాల కృష్ణ శాస్త్రి పేర్కొన్నారు. పురస్కార ప్రదాన సభ రచన సాహిత్య వేదిక గడియారం కుటుంబీకుల సంయుక్త ఆధ్వర్యంలో నవంబరు 5 ఆది వారం సాయంత్రం జరుగుతుందన్నారు. 1982 నుండి ప్రతి ఏటా రాష్ట్ర స్థాయిలో కావ్యాలకు పోటీ నిర్వహించి ఎంపికైన కావ్యానికి బహూకరిస్తూ వస్తున్న ఈ అవార్డును 2020 నుంచి ఆయా సాహితీ వేత్తల కృషిని పరిగ ణిస్తూ అందజేస్తున్నామన్నారు. డా. నరాల రామారెడ్డికి అవార్డు, రూ.10,000/- నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. శతావధానిగా ప్రసిద్ధుల్కెన రామారెడ్డి 16వ ఏట అవధాన రంగం లో ప్రవేశించి తెలుగు రాష్ట్రాల్లోని పలు పట్టణాల్లో, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు వంటి నగరాల్లో, అమెరికాలోని న్యూయార్క్, లాస్ ఏంజిల్స్, డాలస్, చికాగో, వాషింగ్టన్ వంటి నగరాల్లో దాదాపు 1000 అవధానాలు చేశారన్నారు. అవధాని సుధాకర, అవధాని కేసరి, అవధాని కంఠీరవ, అవధాని కౌస్తుభ, అవధాని సార్వభౌమ అనే బిరుదులు పొందారన్నారు. డా.నరాల రామారెడ్డి ప్రొద్దుటూరులోని మలయాళస్వామి ప్రాచ్య కళాశాల తెలుగు ఉపన్యాసకులుగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారని, తదనంతరం ప్రిన్సిపాల్‌గా పదోన్నతిని పొంది పదవీ విరమణ చేశారన్నారు. రచన సాహిత్య వేదిక అధ్య క్షులు విహారి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో శతావధాని ఆముదాల మురళి, యోగివేమన విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువుల బాబు పాల్గొంటారన్నారు.

## జగనన్న ఆరోగ్య రక్షకు విశేష స్పందన

400 మందికి చికిత్స

వీరబల్లి అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని మట్లి పంచాయతీ సచివాలయం దగ్గర మంగళ వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది దాదాపు 400 మంది ప్రజలకు ఉచిత వైద్య చికిత్సలు నిర్వహించారు. ముందుగా హాజరైన ప్రజలకు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో పంచాయతీ సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరిగిందన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ప్రజలకు ఉదయం నుండి సాయంకాలం వరకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు హాజరైన ప్రజలకు అధికారులు భోజన సౌకర్యం కల్పించారు ఈ కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి, డాక్టర్లు అన్నమయ్య జిల్లా వైసీపీ బీసీ నాయకులు మోడం నాగభూషణం, సొసైటీ అధ్యక్షులు రామానుజులురెడ్డి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## 20 అక్రమ మద్యం సీసాలు పట్టివేత

చాపాడు అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని వి. రాజుపాలెం గ్రామానికి చెందిన మస్తాన్ వల్లి అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా షాపు నుండి మద్యం సీసాలు గ్రామానికి తీసుకెళ్లి అధిక రేట్లు అమ్ముతుండడంతో పోలీసులకు రాబడిన సమాచారం మేరకు అక్రమ మద్యం విక్రయిస్తున్న మస్తాన్ వల్లి నుండి 20 మద్యం సీసాలు సీజ్ చేసి, అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు.

## బెదిరింపులు వద్దు

మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జబీవుల్లా

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త



ప్రజా సమస్యలు వదిలి ప్రత్యర్థులను బెదిరించడమేమిటని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబీవుల్లా ప్రశ్నించారు. మంగళ వారం స్థానిక మహ మ్మదీయ కాలనీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలువురు క్రికెట్ బుకీలను అరెస్టు చేశారని, ఈ విషయమై మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి ఇన్‌చార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, తాను విలేకరుల సమావేశంలో మాట్లాడామని, కాగా ఈ విషయమై తనకు సోమ వారం రాత్రి 10 గంటల సమయంలో బండి నరసింహులు అనే వ్యక్తి ఫోన్ చేసి బెదిరించాడని, అసభ్యంగా మాట్లాడారని, ఈ విషయమై తాను వన్ టౌన్ సిఐకి ఫిర్యాదు చేయగా, ఆయన ఆ వ్యక్తిపై బైండోవర్ నమోదు చేసి అరెస్ట్ చేస్తామన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి ఈ బెదిరింపు కాల్ చేయించారని, తాను బెదిరింపులకు భయ పడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలోనే ఈ బెది రింపు ధోరణి జరుగుతోందని, స్వంత పార్టీ వారిని, ప్రతిపక్షంలో ఉండి ప్రశ్నించే వారిని చివరకు విలేకరులను కూడా బెదిరించడం, దూషించడం వైసీపీ వారికే చెల్లుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పైన అందరిపై అక్రమ కేసులు బనాయించడం సరికాదని తెలిపారు. తమకు వైసీపీ వారు కేవలం ప్రత్యర్థులే కాని విరోధులు కాదని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తే హర్షిస్తామని వివరించారు. తనను బెదిరించిన విషయాన్ని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ కు ఫిర్యాదు చేస్తామని, తాను గతంలో చెప్పిన విధంగానే గాంధీ మార్గంలోనే పోరాడతానని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ మహ్మద్ గౌస్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో జరిగే అరాచకాలు, అక్రమాలపై ప్రశ్నిస్తున్నారనే తన చిన్నాన్న జబీవుల్లాను బెదిరిం చారన్నారు. వైసీపీ వారు గతంలో వారి పార్టీ వారినే బెదిరించారన్నారు. ఈ విషయమై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హమీద్, పాణ్యం సుబ్బారాయుడు, నడింపల్లి చాంద్ బాష, పాల సుబ్బారాయుడు, మధుబాబు పాల్గొన్నారు.

## బుద్ధిమాంద్యం విద్యార్థులకు ఆటల పోటీలు




ప్రొద్దుటూరుఅర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త

స్థానిక రామేశ్వరంలోని రాష్ట్రీయ వికాస్ విహార్ స్కూల్ నందు మానసిక వికలాంగులకు ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు స్కూల్లో ఉన్న పిల్లలందరికీ ఆటల పోటీలు నిర్వహించారు. క్లబ్ సెక్రెటరీ ఉషారాణి మాట్లాడుతూ ఇలాంటి ఆటల పోటీలు పిల్లలకు ఎంతో మానసిక ధైర్యాన్ని, ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు. పిల్లలకు ఆట వస్తువులను ఉషారాణి అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సరస్వతి రెడ్డి, సెక్రెటరీ ఉషారాణి సభ్యులు కళ్యాణి, మణికృప, ప్రీతి విష్ణు స్కూలు ఉపాధ్యాయులు ఝాన్సీ లక్ష్మి ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## కన్నెమడుగు ఆరోగ్య సురక్షలో రోగుల రద్దీ

తంబళ్లపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అంచనాలకు మించి రోగులు తరలి రావడంతో రద్దీ ఏర్పడింది. మంగళవారం ఉదయం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపిటీసీ మహేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులు భారీ ఎత్తున తరలి రావడంతో మెడికల్ ఆఫీసర్ అనుపమ, డా.మునికుమార్, సంజు విరామం లేకుండా రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవో నాగ సుబ్బరాయుడు, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, సీహెచ్ఓ సుమతి, అమరావతి, కార్యదర్శి సుశీల, వేమారెడ్డి, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా పని చేయండి

– డీఎల్‌డీవో లక్ష్మీపతి

తంబళ్లపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త:



తంబల్లపల్లె మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లక్ష్మీపతి సూచించారు. మంగళవారం ఆయన ఎంపీడీవో సురేంద్రనాథ్‌తో కలిసి సచివాలయ కార్యదర్శులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక ఏడాదిలో పంచాయతీకి మంజూరైన నిధులు, జరిగిన అభివృద్ధిపై ఆన్‌లైన్‌లో నిక్షిప్తపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ హరినాథ్, హౌసింగ్ ఏఈ సుజాత, మండలంలోని కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం వైకుంఠ వాసునికి పూజలు

తంబళ్లపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ సీఎం చంద్రబాబునాయుడు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోసువారిపల్లి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి టీడీపీ, జనసేన నాయకులు పూజలు నిర్వహించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మహిళా నాయకురాలు సిద్దమ్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష్ణమూర్తి, కేశవరెడ్డి, తంబళ్లపల్లె గ్రామ అధ్యక్షుడు సాంబశివ, కోసువారిపల్లె గ్రామాధ్యక్షుడు మంజునాథరెడ్డి, మాజీ ఎంపీపీ నాంది రెడ్డప్ప, సోమశేఖర్, కోటకొండ రెడ్డప్ప, మాజజీ జడ్పీటీసీ సభ్యుడు రామచంద్ర, నరసింహులు, శివరాం, జనసేన నాయకుడు నరేంద్రరెడ్డి, సలాది రాజశేఖర్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్‌టి సాధనలో వాల్మీకుల భాగస్వామ్యం అవసరం

అధ్యక్షులు పులి శ్రీనివాసులు



మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

ఎస్‌టని సాధన ఉద్యమంలో వాల్మీకుల భాగస్వామ్యం ఎంతో అవసరం, గర్జన సభకు రాజకీయ పార్టీలకు అతీతంగా తరలి వచ్చిన వాల్మీకి కులస్థులకు అభినందనలు అంటూ అధ్యక్షులు పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8న తంబళ్ళపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం దొమ్మనబావి సమీపంలో వాల్మీకిసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గర్జన విజయవంతంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌టి పునరుద్దరణే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వాల్మీకిసంఘం నిర్వహించిన గర్జనసభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన వారికి అభినందనలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి వాల్మీకులలో చైతన్యం నింపాలని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వాల్మీకులు ఆర్థిక, సామాజికంగా చైతన్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జయసింహ, వలసల మంజునాథ్, బొంత రామక్రిష్ణ, నిర్మలమ్మ, శ్యామలమ్మ, కమలమ్మ, నరసింహులు, సోమశేఖర్, జగదీష్, దాదిభాస్కర్, యమలా రమణ, లక్ష్మినారాయణ, ఈశ్వరప్ప, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓ వరంలాంటిది

ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రెడ్డి

మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓ వరంలాంటిదని ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని వేంపల్లి యూపి స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. గ్రామీణ ప్రజలు ఈ వైద్యక్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపిడిఓ భానుప్రసాద్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రజలకు వైద్యచికిత్సలు అందించడంతో పాటు నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూట్రిన్‌స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదెమ్మ, మాజీ జడ్పిటిసి రంగన్న, స్కూల్ ఛైర్మెన్ మోహన్, ఆలయ ఛైర్మెన్ నాగరాజు, వైద్యులు స్వాతిప్రియాంక, రామాంజులనాయక్, వెంకటేశ్వరరెడ్డి, వాలంటీర్లు, ఏఎన్ఎంలు,ఆశావర్కర్ల, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటయ్యను కాపాడిన పోలీసులు

కలకడ, అక్టోబరు 10 ప్రభాతవార్తః



పట్టణంలోని సత్యవతి నది బ్రిడ్జి పై నుంచి ప్రమాదవశాత్తు కింద ఉన్న బురద లోపడి ఇరుక్కు పోయినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో స్పందించి ఎస్సై తిప్పేస్వామి తన సిబ్బందితో వెల్లి అక్కడ ఉన్న విద్యార్థుల సహాయంతో వెంకటయ్యను బయటకు తీసి కాపాడారు. వెంకటయ్యకు ప్రథమ చికిత్స అందించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## సైకో పోవాలి..సైకిల్ రావాలి

టిడిపి నాయకులు

మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేముసైతం రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాటికి 26వ రోజు రిలేనిరాహారదీక్ష చేరింది. అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలేనిరాహారదీక్షల్లో సైకో పోవాలి..సైకిల్ రావాలంటూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రింగ్‌రోడ్డులో ఆంజినేయస్వామి వీధిలో 101 టెంకాయ కొట్టి చంద్రబాబుకు బెయిల్ రావాలంటూ ప్రార్థనలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదురుకోలేకనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. చంద్రబాబు అరెస్టుపై ముఖ్యమంత్రి తనకేమి తెలియదంటూ చెప్పడం హాస్యాస్పందగా ఉందన్నారు. రాష్ట్రం సైకో పాలన నుంచి విముక్తి పొంది వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, యువ నాయకులు యశ్వీరాజ్, చాణిక్య తేజ్, నీలకంఠ, మోడెం సిద్దప్ప, రామక్రిష్ణ,ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, నరసింహులు, ఎస్ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## జూపూడి ప్రభాకర్‌ను కలసిన ఛైర్మెన్ జాన్‌బాబు

మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



ప్రభుత్వ సలహాదారులు, సోషల్ జస్టీస్, రాష్ట్ర ఎస్‌సిసెల్ విభాగ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్‌ను అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ అనుబంధ విభాగాల ఛైర్మెన్ బోనాస్ జాన్‌బాబు కలిశారు. రెండు రోజుల క్రితం విజయవాడలో జరిగిన సమావేశంలో ఆయనతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామక్రిష్ణారెడ్డిని, రాష్ట్ర మైనార్టీ కమీషనర్ ఛైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ మహమ్మద్‌ను ఆయన కలసి పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడానికి వారినుంచి సూచనలు తీసుకొన్నట్లు తెలిపారు.

## వెలుగుస్కూల్‌లో మానసిక ఆరోగ్య దినోత్సవం

మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్టనందుగల వెలుగు ప్రత్యేక పాఠశాలలో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అన్నమయ్యజిల్లా సర్వశిక్ష అభియాన్ కోఆర్డినేటర్ జనార్ధన్, ఏఎస్ఐ వెంకటరమణ, రైటప్ రామ్మూర్తి, కరస్పాండెంట్ డాక్టర్ లారెన్స్‌లు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ మనిషికి ప్రధానమైన హక్కు మానసిక ఆరోగ్యమన్నారు. మానసికంగా దృడంగా ఉండడం వల్ల ఎటువంటి సమస్య అయినా అధికమించవచ్చునన్నారు. మంచి ఆలోచనలతో రోజూ గడపాలన్నారు. వెలుగుసంస్థ బుద్ధి మాంద్యులకు అందిస్తున్న సేవలు అమోఘమన్నారు. వెలుగు సెక్రటరీ ఉదయ మోహన్‌రెడ్డి అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈకార్యక్రమంలో వెలుగు స్కూల్ బాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది స్వీటి, వృద్దులు, పిల్లలు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీ వృద్దుడు మృతి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



ద్విచక్రవాహనం ఢీ కొని ఓ వృద్దుడు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని విజయనగరం కాలనీకి చెందిన తిమ్మారెడ్డి(85) వారపుసంతలో కూరగాయలను కొనుగోలు చేసేందుకు నడిచి వస్తుండగా ఎస్టేట్ సమీపంలో దేవతానగర్ నుంచి ద్విచక్రవాహనంలో వస్తున్న రోహిణి(31) ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా తిమ్మారెడ్డి మృతి చెందాడు. రోహిణికి చికిత్సలు పొందుతోంది. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తిమ్మారెడ్డిని శవపరీక్షలు నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ద్విచక్ర వాహనదారులకు అవగాహన

నిమ్మనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



రోడ్డు భద్రత నియమాలపై నిమ్మనపల్లెలోని ఆటో, ద్విచక్ర ఇతర వాహనాల డ్రైవర్లకు మంగళవారం ఎస్ఐ రామక్రిష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు విధిగా యూ నిఫామ్ తప్పనిసరి, ఆటోలో ప్రయణీకులను ఓవర్‌లోడ్ వేయరాదని, ప్రతి ఒక్కరూ రికార్డులు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ఓవర్‌లోడుతో వెళ్ళినాజరిమానాలు విధిస్తామన్నారు. ద్విచక్రవాహనదారులు ట్రిబుల్‌రైడింగ్, హెల్మెట్ లేనిదే ప్రయాణించకూడదన్నారు. రోడ్డుభద్రతా నియామాలపై తగు సూచనలు, జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య సేవలు అభినందనీయం

కలికిరి, అక్టోబరు 10, ప్రభాతవార్త:




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలలో వైద్యాధికారుల సేవలు అభినందనీయమని మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. కలికిరి మండలంలో సిబ్బందికి కలికిరి పంచాయతీలలోని 4 సచివాలయాలు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించి రోగులకు వైద్య సేవలు అందించడంతో విజయవంతవమైంది. ఈ శిబిరాలకు ముందే ఆ ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై వారి గురించి తెలుసుకొన్నారు. దీంతో దీర్ఘకాళిక జబ్బులతో బాధపడుతున్న వారిని ఎంపిక చేసి వారిక టోకెన్లు అందజేసి వారిని శిబిరానికి తరలించారు. ఈ శిబిరాలలో స్పెషలిస్ట్ వైద్యులు చికత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మర్రికుంటపల్లె పంచాయతీలో 321 మందికి వైద్య సేవలు అందే విధంగా ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కృషి చేయడం అభినందనీయమని మెచ్చుకుంటున్నారు. కార్యక్రమాలు విజయవంతం చేయడం లో మండల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, ఎంపీడీవో గంగయ్యలు ప్రత్యేక చొరవ చూపడంతో విజయవంతమవుతున్నాయి. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలలో మేడికుర్తి వైద్యులు డా.చినరెడ్డప్ప, డా.కావ్యగంధ, కలికిర సీహెచ్‌సీ వైద్యులు, మహల్ సీహెచ్‌సీ వైద్యులు హాజరై రోగులకు వైద్య సేవలు అందించారు.కార్యక్రమాలు స్థానిక సర్పంచ్‌లు, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, సహాయ సహకారాలతో కీలకమవుతున్నాయి. కార్యక్రమంలో మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో ఇందిరా దేవి, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఫార్మాసిస్ట్ భార తి, ఎంఎల్‌హెచ్‌పీ షాహిదా, ఏఎన్ఎంలు రమాదేవి, పార్వతి, సరిత, జయంతి, ఆశా కార్యకర్తలు సుమలత, రమాదేవి, ఖాదర్‌బీ, మంజుల, రెడ్డమ్మ, ఆదిలక్ష్మి, అనసూయమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా చట్టరీత్యానేరం

సిఐ మహబూబ్‌బాషా

మదనపల్లెక్రైం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :




మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరమంటూ వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గ్రామజ్యోతి సొసైటి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన సిఐ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులపై దృష్టి సారించామన్నారు. నిందితులపై క్రిమినల్ కేసు నమనోదు చేసి జైలుకు తరలిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధికోసం విదేశాలకు వెళ్ళే మహిళలను వ్యభిచార కూపంలోకి నెట్టడంతో పాటు అక్రమ రవాణా చేస్తున్నారని వివరించారు. మానవ అక్రమ రవాణా నివారణే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు స్పష్టం చేవారు. ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలన్నారు. ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామజ్యోతి సొసైటి నిర్వాహకురాలు సుభద్ర, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ్య ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి



రామసముద్రం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూదన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండంలోని చెంబకూరు మట్లవారిపల్లె, మోడల్‌స్కూల్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 10వతేది వరకు జీతాలు చెల్లించకపోవడం చాలా దారుణమన్నారు. అన్నమయ్య, చిత్తూరుజిల్లాల ప్రధాన కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, మోహన్‌లు మాట్లాడుతూ డిఏపిఆర్‌సి బకాయిలు సరెండర్ లీఫ్ ఎన్కాష్మెంట్ ఇంతవరకు చెల్లించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు విష్ణుప్రియ, గాయిత్రి, నాగరాజు, అయూబ్‌ఆన్, మురళి, రమాదేవి డివిజన్ కన్వీనర్ శంకర్, మనంజుల, కుసుమ, మల్లీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై అల్టసెన్స్‌టెక్నాలజీతో మిట్స్ ఒప్పందం

కురబలకోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



చెన్నైకు చెందిన అల్టసెన్స్ టెక్నాలజీ సర్వీసు కంపెనీతో మిట్స్ కళాశాల అనుబంద ఒప్పందం కుదర్చుకొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఆకంపెనీ పౌండర్ అండ్ సిఈఓ షేక్ ఫ్రీత్,మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్‌లు అనుబంధం ఒప్పందాల దృవీకరణ పత్రాలపై సంతకాలు చేశారు. ఈఎంఒయు ద్వారా కంప్యూటర్ సైన్స్ రంగంలో గల నూతన టెక్నాలజీ అయిన బ్లాక్‌చెయిన్ హార్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఐఓటి మొదలైన వాటిపైశిక్షణా కార్యక్రమాలు హాండ్స్ అన్ ట్రైనింగ్‌లు నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందులో చిన్న చిన్న ప్రాజెక్టుతో విద్యార్థులకు నూతన టెక్నాలజీపై అవగాహన పెంచేందుకు ఈ అనుబంధ ఒప్పందం కదుర్చుకొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విబాగాదిపతి డాక్టర్ కుసుమ, కోఆర్డినేటర్ కళ్యాణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న అరోగ్య సురక్షణ - అందరికి శ్రీరామరక్ష

కురబలకోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందరికి విస్తృతంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం తెట్టు గ్రామంలో సర్పంచ్ నులక మనోహర్‌రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామీణులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ నిర్వహించే మెడికల్ క్యాంపులో పరిసర గ్రామాల ప్రజలకు 700మందికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ జగన్నాథరెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, అధికారులు డిఎల్‌డిఓ లక్ష్మీపతి, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఎంపిడిఓ హరినారాయణ, వైద్యాధికారి శ్రీధర్, గ్రామ ఇన్‌చార్జ్ సెక్రటరీ ఎంజిటి ప్రసాద్, ఎంఈఓ -2 శ్రీనివాసులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

వాల్మీకిపురం, అక్టోబరు 10 ప్రభాతవార్తః



పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకుందామని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీం అన్నారు. మంగళవారం స్థానిక బైపాస్‌రోడ్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామస్తుల సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచి గంగులమ్మ , ఉప సర్పంచి కేశవరెడ్డిలు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట ప్రభుత్వాధికారులు వైద్యులు మన ఇంటి వద్దకే వచ్చి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపినీ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సచివాలయం 3 పరిధిలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపినీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, తహాశీల్దారు ఫిరోజ్‌ఖాన్, సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మావంతు సహకారం అందిస్తాం

వాల్మీకిపురం, అక్టోబరు 10 ప్రభాతవార్తః



మండలంలోని చింతపర్తికి చెందిన కోటపల్లె సనోంద్రరెడ్డి కుమారుడు దేదీప్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలకు నాలుగు కంప్యూటర్లను ఉచితంగా పాఠశాల హెచ్ఎం నాగరాజుకు అందించారు. ఈ సందర్భంగా దేదీప్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి సొంతూరైన చింతపర్తి ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు, స్పోర్ట్సు కిట్లు, పిల్లలకు ఐడెంటీకార్డులు ఇవ్వడం జరిగిందని ప్రతి ఏటా మాతండ్రి గారి సహకారంతో నిరుపేద పిల్లల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలకు మావంతు సహకారం అందిస్తామన్నారు. ముందు ముందు కూడా పాఠశాల అభివద్దికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనజ, అనూరాధ, ఎల్లప్ప, శశికళ, సుమలత, చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు యోగానందరెడ్డి, మురళి, విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

రామాపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త:

హసనాపురంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చింతవాండ్లపల్లెలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హైదర్‌వల్లీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి చింతలవాండ్లపల్లె నుంచ ప్రారంభమవుతుందన్నారు.

## 21న ప్రత్యేక లోక్ అదాలత్

వాల్మీకిపురం, అక్టోబరు 10 ప్రభాతవార్తః

స్థానిక జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణంలో ఈనెల 21న జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి సివిల్‌కోర్టు జడ్జి గాయత్రి మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ కోర్టు పరిధిలోని కక్షిదారులంతా ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని దీర్ఘకాలిక కేసులు నుంచి ఉపశమనం పొందాలని సూచించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈలోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా రెవెన్యూ అధికారులు, న్యాయవాధులు చర్యలు తీసుకోవాలని జడ్జి సూచించారు. దీర్ఘకాలిక కేసుల్లో ఇబ్బందులు పడుతున్న కక్షిదారులు ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని కేసులు నుంచి ఉపశమనం పొందాలని సూచించారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో ఆంధ్రప్రదేశ్

ఏపీసీసీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్‌బాషా

పీలేరు, అక్టోబరు 10 ప్రభాతవార్తః

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని లేకుండా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని ఏపీసీసీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్‌బాషా విమర్శించారు. సోమవారం పీలేరులో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అబివద్దికి ఆమడ దూరంలో ఉందని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించడంలో పూర్తిగా విఫలమైన ప్రాంతీయ పార్టీలు రాష్ట్రంలో యువతకు నిలువ నీడ కోల్పోయిన నిరుద్యోగులు ఉద్యోగం కోసం పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలకు , నిరుద్యోగులకు ఎటువంటి ఉపాధి లేకుండా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఎటువంటి శాశ్వత అబివద్ది పనులు చేయలేదన్నారు. దేశానికి ఈ రాష్ట్రానికి దశ దిశ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అబివద్ది చెందింది అంటే అది ఒక కాంగ్రెస్ పాలనలోనే అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుని అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జీనత్ షఫీని సన్మానించిన వ్యాపారవేత్తలు

పీలేరు, అక్టోబరు 10 ప్రభాతవార్తః



పీలేరు సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన షేక్ జీనత్ షఫీని పట్టణ ప్రముఖ వ్యాపారవేత్తలు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న లయన్సుక్లబ్ సీనియర్ సభ్యులు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మంచికి మారుపేరుగా పేరు ప్రతిష్టలు సొంతం చేసుకున్న షఫీ షామియానా అధినేత షఫీ చిత్తూరు జడ్పీ కోఆప్షన్ సభ్యులుగా పనిచేస్తున్నారు. షఫీ గతంలో పీలేరు మండల వైస్ ఎంపీపీగా పనిచేయడంతో పాటు పీలేరు లయన్సుక్లబ్ ప్లాటినం కోశాధికారిగా పేదలకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ ఆశ్రమం సభ్యులు బియారాం,రాజ్‌బుక్‌సెల్లర్స్ అధినేత బాలయ్యశెట్టి, ఆర్ఎస్ఎస్ నాయకులు మహేష్ పాల్గొన్నారు.

## నాటుసారా పట్టివేత వ్యక్తి అరెస్టు

నిమ్మనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



మండలంలోని సోమవారం సాయంత్రం ఎక్సైజ్ పోలీసులు నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 8లీటర్లు సారాను సీజ్ చేశారు. నిమ్మనపల్లె మండలం గంగాపురంపల్లె వద్ద నాటుసారా విక్రయిస్తున్న యల్లయ్య అనే వ్యక్తిని పట్టుకొని అరెస్టుచేసి అతని వద్ద సారా స్వాదీనం చేసుకొని సీజ్‌చేసి కేసు నమోదు చేశారు.

## మాలెనత్తంలో ఆరోగ్య సురక్ష

రామసముద్రం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం మాలేనత్తంలో ఎంపిపి కుసుమ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలందరి ఆరోగ్యమే ఆరోగ్య సురక్ష కార్యక్రమం

కలకడ, అక్టోబరు 10 ప్రభాతవార్తః




మండలంలోని నడించెర్ల పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరం అని ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలందరి ఆరోగ్య రక్షే లక్ష్యంగా మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈకార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. ప్రజలకు చేరువలో మెరుగైన వైద్యం అందిస్తూ హిమోగ్లోబిన్, బీపీ, షుగరు పరీక్షలు, మలేరియా, డెంగూ పరీక్షలు నిర్వహిస్తూ ముందుగానే జబ్బులను గుర్తిస్తూ వారికి అవసరమైన వైద్యం అందించడం ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేస్తూ ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు ఇస్తూ ఉచితంగా మందులు పంపీనీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కష్ణారెడ్డి, సర్పంచి నల్లమ్మ, ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, మెడికల్ ఆపీసర్ కిశోర్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరావు, జవహర్, బాలకష్ణ, సచివాలయ, ఐసీడీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్లంపల్లి ప్రశాంత్

మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎల్లంపల్లి ప్రశాంత్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ 2000సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పార్టీలో పలు బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. బిజెవైఎం కార్యకర్తగా, సభ్యునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, యువమోర్చా కర్నూల్‌జిల్లా అధ్యక్షులుగా బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడం జరిగిందన్నారు. మళ్లీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరీ, జాతీయ నాయకులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, జిల్లా అధ్యక్షులు తనకు ఈ పదవిని ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు.పార్టీ అభివృద్దికి శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

# జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 26న వాలీబాల్ పోటీలు



**బద్వేలు అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

అక్టోబరు 26న జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో వాలీ పోటీలకు స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మైదుకూరు మేదా జూనియర్ కాలేజీ నందు జరిగిన ఎంపికలలో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు బద్వేలు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి అజయ్‌కుమార్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులైన నాగేశ్వరరావు, బాలయ్య, కొండయ్య, మహబూబ్ బాషాలు విద్యార్థిని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలు జీవనోపాధికి ఉపయోగించుకోవాలి

**– అన్నమయ్య జిల్లా డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ**



**రామాపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

డ్వాక్రా సంఘ సభ్యులు బ్యాంకులో తీసుకున్న డబ్బులను జీవనోపాధికి ఉపయోగించుకోవాలని అన్నమయ్య జిల్లా డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా వీవో లీడరఉ్లు ఆనిమేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేదరిక నిర్మూలన తగ్గించడానికి ఈవో లీడర్లు ఆనిమేటర్లకు కృషి చేయాలన్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వాలని వాటిని సక్రమంగా కట్టాలని సూచించారు. తద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవసేన, సీసీలు భూషణ్‌రెడ్డి, ప్రసాద్, శీను, అనిమేటర్లు, ఈవో లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బాబుతో మేము కరప్రత్రాలు పంపిణీ

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 10, ప్రభాతవార్త:**



కడప నగరంలోని 1వ డివిజన్‌లో బాబుతో నేను కరపత్రాలను టీడీపీ ఇన్‌ఛార్జి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కడప టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు తెదేపాను గెలిపించాలని చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు. చంద్రబాబునాయుడుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీని అని ప్రజలకు తెలిపారు.

# ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు

**దువ్వూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

జిల్లెల్ల గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించినట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా వైద్యాధికారులు డా.షమీరా, వికసిత, హరిచంద్ర తదితరులు రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఆరోగ్య సురక్షలో ఎవరికైనా ఆపరేషన్ కానీ, ఇతర వైద్యం అవసరమైతే ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసేవలు అందజేస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 160 మంది రోగులు వివిధ రకాల పరీక్షలు ఎనిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యనిపుణులు చంద్రమౌళి, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9మంది ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు



**వేంపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త :**

ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో చదువుతున్న 9మంది విద్యార్థులు క్యాబ్ హైవేస్ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సీఎస్‌ఈ విభాగానికి చెందిన మహమ్మద్ రెహమాన్, డిష్ణ, హిమబిందు, చందన్, అంజలి, రేఖ, లోకేష్, హర్షవర్ధన్‌రెడ్డి, పరశురాం, జయేష్‌రంజన్‌లు ఏడాదికి రూ.6.50లక్షల వేతనంతో కూడిన ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల ఛాన్స్‌లర్ కె.సి.రెడ్డి, వైస్‌ఛాన్స్‌లర్ విజయ్‌కుమార్, డైరెక్టరు సంధ్యారాణి, ఏవో రామభూపాల్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు నాగరత్న కిషోర్, సుందర్, రవిబాబు అభినందించారు.

# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

**– జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్**



**రాయచోటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని బాల్య వివాహాలు జరిగితే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో స్త్రీ శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. టోల్ ఫ్రీ నంబరు 1098కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సచివాలయ పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్‌ఎంలు బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ తెలిసీ తెలియని వయసులో బాలికలు వివాహం చేసుకోవడం జీవితంలో ఎదుగుదలకు ఎన్నో రకాలుగా అవరోధం కలిగిస్తుందన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహం చేస్తే పెళ్లి కుమారునికి, వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జేసీల చేతుల మీదుగా బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 పోస్టర్లు ఆవిష్కరించారు.

# ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



**పెండ్లిమర్రి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తిప్పిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలో దర్బార్‌పేట జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పేదల ఆరోగ్య సురక్ష కోసం జగనన్న సురక్ష కార్యక్రమం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. వాలంటీర్లు, సచివాలయ ఆరోగ్య సిబ్బంది ద్వారా సర్వే నిర్వహించి బాధితులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతోందన్నారు. వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నాగరాజు, జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య, సర్పంచ్ సుబ్బారెడ్డి, తహసీల్దార్ ఉదయ్‌బాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్లు ప్రసాద్, షమీరా, వైద్యసిబ్బంది వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు విడుదల కావాలని సౌమ్యనాథస్వామి ఆలయంలో పూజలు



**నందలూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త**

మండల టిడిపి నాయకులు ప్రసిద్ధి గాంచిన శ్రీసౌమ్యనాథస్వామి ఆలయం నందు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి, ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు ఆదేశాల మేరకు చంద్రబాబునాయుడు మచ్చలేని చంద్రుడిలా జైలు నుంచి విడుదల కావాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొట్టడం జరిగిందని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య తెలిపారు. అధికారపార్టీ చేస్తున్న పనులపై ప్రశ్నిస్తే వారిని అక్రమ కేసులతో జైలులో పెట్టడం కరెక్టు కాదని, అన్నివేళలా మీరే అధికారంలో ఉండరు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, మా నాయకుడి అరెస్ట్‌కు తగినమూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చామంచి పెంచలయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రవీణ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి మోడపోతుల రాము, నాయకులు గంధం గంగాధర్, శివ, సురేష్, శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ కోసం రమేష్‌కుమార్‌రెడ్డి సర్వమత ప్రార్థనలు



**రాయచోటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో బెయిల్ మంజూరు కావాలని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి సర్వతమ ప్రార్థనలు చేశారు. రాయచోటి పట్టణం ఎంఎస్ కాలనీలోని సాయిబాబా గుడిలో రమేష్‌కుమార్‌రెడ్డి తేదేపా కార్యకర్తలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాయచోటిలోని స్థానిక చర్చిలో క్రిస్టియన్ సోదరులు, తెదేపా కార్యకర్తలతో కలిసి ప్రార్థనలు చేశారు. అలాగే దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి రమేష్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి తెదేపాను భయపడదన్నారు. వైసీపీ ప్రభుత్వం త్వరలో కనుమరుగు అవుతుందన్నారు.

# జగనన్న సురక్ష ఆరోగ్య సూత్రానికి వరం

**వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి**



**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మండలంలో అయ్యవారిపల్లె గ్రామంలో చక్కటి వాతావరణంలో దాదపు 280 మందికి పైగా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఈ పథకం ద్వారా నిర్వహించి అందరి మన్ననలను పొందినట్లు వారు తెలిపారు.

# నాయీబ్రాహ్మణ జాతి అభివృద్ధికి తోడ్పడండి

**పులివెందుల రూరల్, అక్టోబరు 10, ప్రభాతవార్త :**



నాయీబ్రాహ్మణ జాతి అభివృద్ధికి అన్నివిధాలా తోడ్పడాలని అఖిల భారత నాయీ బ్రాహ్మణ హక్కుల పోరాట సమితి అధినేత్రి భవ్య కోరారు. ఏపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ నూతన ఛైర్మన్‌గా నియమించబడిన తొండమల్ల పుల్లయ్య మంగళవారం భవ్యను కలిశారు. ఈ సందర్భంగా పుల్లయ్యను శాలువా, పూలమాలలతో ఆమె ఘనంగా సన్మానించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**దువ్వూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

దువ్వూరు సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గల జాతీయ రహదారిపై మోటారు బైకుపై వెళ్తున్న వ్యక్తులను ట్రావెల్స్ బస్సు ఢీకొనగా రమీజా అనే మహిళకు గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం కడప ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.

# ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణ ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించండి

**రాయచోటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌కు సంబంధించి ప్రతిపాదనలను త్వరితగతిన సమర్పించాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఆర్‌అండ్‌బీ అధికారులు, ఐసీసీ కన్సల్టెన్సీ ప్రతినిధులు, కలెక్టరు, జేసీ, డీఆర్‌వో బంగ్లాలు మరియు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మించనున్న స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్ ఈఈ సహదేవరెడ్డి, డీఈ వెంకట సుబ్బయ్య, ఏఈ గిరీశ్వరరావు, ఐసీసీ కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం

**– డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రహాసరెడ్డి**



**బద్వేలు అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించమే లక్ష్యంగా పని చేస్తున్నామని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.చంద్రహాసరెడ్డి అన్నారు. మంగళవారం అనంతరాజుపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సచివాలయం పరిధిలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాలు వహిస్తే నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో వైద్య సేవలు అందాలన్నారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుగర్, గుండెకు సంబంధించిన వ్యాధులు, క్యాన్సర్, తదితర అన్ని రక్త పరీక్షలు సకాలంలో చేయించుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు.కార్యక్రమంలో మండల ప్రాదేశిక సభ్యులు ప్రసాద్, గ్రామ సర్పంచ్ గంగన్న, ఉపసర్పంచ్ రమణయ్య, డా.మధుసూదన్‌రెడ్డి, డా.ప్రీతి, నర్మ, వినయ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి ఖాదర్‌బాషా, మండల అభివృద్ధి అధికారి నూర్జహాన్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రావతి, సూపర్‌వైజర్ వెంకటమ్మ, ఏఎన్‌ఎంలు, సీహెచ్‌వోలు, ఆశా కార్యకర్తలు, వైసీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# రాఘవరాజపురం సిసి రోడ్లను పరిశీలించిన ఇఇ



**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం, సారమానుపోడు గ్రామానికి చెందిన సిసిరోడ్ల నిర్మాణాన్ని మంగళవారం ఇఇ నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రాఘవరాజపురం, సారమానుపోడు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం అత్యంత అద్భుతంగా నిర్మాణాన్ని చేపట్టారని, ముఖ్యంగా ఎటువంటి ప్రామానిక నిబంధనలను పాటించి అందరికి ఆమోదయోగ్యకరంగా ఉండే నిబంధనలను పాటించి పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమాలను సంబంధిత కాంట్రాక్టర్‌లు నిర్వహించారని తెలిసింది. పూర్తిస్థాయిలో ఎటువంటి ప్రామానిక నిబంధనలను పాటించి రాఘవరాజపురం, బొజ్జావారిపల్లె, ఆర్‌ఆర్ పురం గ్రామాల్లో నిర్వహించి పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు సంబంధిత అధికారులు వెల్లడి చేశారు. 1.90 కోట్లతో ఈ నిర్మాణాలను నిర్వహిచనట్లు తెలిపారు.

# కేంద్రియ విద్యాలయ కమిషనర్ నిధిపాండేతో సాయిలోకేష్ భేటీ

**రాజంపేట కేంద్రియ విద్యాలయం భవనాలకు త్వరలో టెండర్లు**

**రాజంపేట అర్బన్, అక్టోబరు 10 ప్రభాతవార్త**

కేంద్రియ విద్యాలయం భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బిజెపి రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ సాయిలోకేష్ ఢిల్లీలోని కేంద్రియ విద్యాలయం సంఘటన్ కమిషనర్ నిధిపాండేను మంగళవారం కలిశారు. కేంద్రియ విద్యాలయం కోసం జిల్లా కలెక్టర్ 7.21 ఎకరాలు స్థలం కేటాయించారని అధికారులు స్థలం కూడా పరిశీలించి స్వాధీనం చేసుకున్నారన్నారు. అందువల్ల కేంద్రియ విద్యాలయం నిర్మాణం పనులకు సంబంధిత మంత్రితో శంకుస్థాపన జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు సంబంధించిన కమిషనర్ డిపిఆర్ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే కేంద్రియ విద్యాలయంలో రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని కోరారు.

# కృపా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాం

**– వైఎస్ఆర్‌సీపీ నాయకులు బంగారు నాగయ్య**

**– చర్చీ ప్రహరీగోడకు సహకారం**

**దువ్వూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

48వ డివిజన్ కృపా కాలనీలోని న్యూ నేటివ్ కృపా చర్చీ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు మౌలిక సదుపాయాలు చేపట్టేందుకు వైఎస్ఆర్‌సీపీ నాయకులు మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్యలు రామరాజుపల్లి సచివాలయం పరిధిలోని కృపా కాలనీని సందర్శించి పాస్టర్ మహేష్ సిస్టర్ శాంతమ్మల ద్వారా సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కృపా కాలనీని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గువ్వల మధుసూదన్ రావు, క్రిష్ణ, బుడగజంగం నాయకులు శ్రీరాములు, వాలంటీర్ రడితేజ, చర్చీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మద్దిలో జగనన్న సురక్ష



**వీరపునాయునిపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త :**

వీరపునాయునిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొమ్మద్ది సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు తనిఖీ చేశారు. వైద్య శిబిరంలో రోగులకు అందించే సేవలు, ఇతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ మొహమ్మద్ తహ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శరణ్య, స్పెషలిస్టు వైద్యులు అతియా, శంకర్‌లు పాల్గొన్నారు.

# మహనీయులను స్మరించుకోవడం భారతదేశ పౌరుడి బాధ్యత



**బద్వేల్ అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

బహుజన సమాజ్ పార్టీ బద్వేల్ ఇంచార్జి నుసిమి గౌస్ పీర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకులు ప్రజాసంఘాలను కలుపుకొని ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ రూపకర్త.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్.. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన.కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి యావత్ భారతావని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి జోహార్లు తెలియజేస్తున్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని స్మరించుకుంటూ నేటి నుంచి ప్రతిరోజు ఆయనకు పూలమాల వేయాలని నిర్ణయించడమయినది. ఈనాటి కార్యక్రమంలో పాల్గొన్నవారు సామాజిక చైతన్య సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.వి చంద్రశేఖర్ గారు రాష్ట్రఅధ్యక్షులు ఇరుపోతు శ్రీనివాస వర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు జనసేన నాయకులు మురళి అంబేద్కర్ భవన అధ్యక్షులు కూకట్పల్లి మురళి మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు వివిధ ప్రజా నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కోసం హిందూ ముస్లీంలు పూజలు

**పీలేరు, అక్టోబరు 10 ప్రభాతవార్తః**



మాజీ సీఎం, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పోలీసు కేసుల నుంచి క్షేమంగా బయట పడాలని మంగళవారం పీలేరులో ముస్లీం హిందువులు పూజలు జరిపారు. తొలుత తిరుపతి మార్గం చేనేత కాలనీలో చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. పీలేరు పట్టణంలోని పెద్దపీర్ల చావిడి మినార్ వద్ద ముస్లీంలు సామూహికంగా ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా తెదేపా నాయకులు కోటపల్లె బాబురెడ్డి మాట్లాడుతూ వైకాపా వారు ఓటమి భయంతో తెదేపా వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇందులో భాగంగానే ఏతప్పు చేయని చంద్రబాబునాయుడును నైపుణ్య అభివద్ధి సంస్థ లో స్కామ్ జరిగిందని ఎటువంటి సాక్షాదారాలు లేకుండా అరెస్టుచేసి మానసికంగా ఇబ్బం దులు పెడుతున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ సమావేశాలకు పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారన్న అక్రోశంతో అక్రమ కేసులు పెడుతు న్నారని ఆరోపించారు. ఇలాంటి కుయుక్తలకు తెదేపా నాయకులు కానీ, కార్యకర్తలు కానీ భయపడే ప్రసక్తే లేదని న్యాయ పోరాటం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో లద్దూజాఫర్, పోలిశెట్టి సురేంద్ర, జాండ్ల బాబ్జి , చాన్‌బాషా, లక్ష్మీకర, పురం రామమూర్తి, మాజీ ఉప సర్పంచి మహమ్మద్‌పీర్, అంజాద్ బాషా, సాదిక్ తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జన్మస్థలి అభివృద్ధికి టిటిడి నిధులు కేటాయించాలి

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడు డిమాండ్**

**రాజంపేట అర్బన్, అక్టోబరు 10 ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను తిరుపతి పట్టణాభివృద్ధికి ప్రతియేటా ఒక్క శాతం నిధులు కేటాయిస్తూ పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు స్వాగతించారు. అదే సమయంలో తిరుమల కొండపై భక్తుల కానుకలు వేసేలా హుండీ ఏర్పాటు చేసింది పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులేనని గుర్తు చేశారు. వెంకన్న హుండీ ఏర్పాటు చేసిన అన్నమయ్య జన్మస్థలి అభివృద్ధికి టిటిడి బడ్జెట్‌లో కనీసం అర్ధశాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక అభివృద్ధికి ఈ నిధులు కేటాయించాలన్నారు. అన్నమయ్య థీమ్‌పార్కు, రాజంపేటలో పలు అభివృద్ధి పనులు అన్నమయ్యకు గుర్తుగా చేపట్టేందుకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత టిటిడిపై ఉందన్నారు. జిల్లావాసిగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, వెనుకబడిన రాజంపేట పట్టణంలో తిరుపతిలో ఏర్పాటు చేసిన మహతి లాంటి ఆడిటోరియం, చక్రాలమడుగు సుందరీకరణ, తాళ్లపాక చెరువును ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసి ఆధ్యాత్మికంగా ఒక్కవెలుగు వెలిగిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ ఎప్పటి నుంచో ఈ ప్రాంత ప్రజలు చేస్తున్నారని గుర్తు చేశారు.

# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా క్రిష్ణ

**రాజంపేట అర్బన్, అక్టోబరు 10 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణానికి పిండిబోయిన క్రిష్ణయాదవ్‌ను బిజెపి అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు క్రిష్ణ మంగళవారం నియామక ఉత్తర్వులను అందుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా క్రిష్ణయాదవ్ ఎంపికైన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు అభినందించారు. అభినందించిన వారిలో పార్టీ నేతలు అమ్మినేని విజయేంద్ర, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు పోతుగుంట నాగేశ్వరరావు, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు, పట్టుపోగుల ఆదినారాయణ, లక్ష్మీనారాయణచౌదరి, జిల్లా కార్యదర్శి సురేష్‌రాజు తదితరులు ఉన్నారు.

# ఎంపీఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 10, ప్రభాతవార్త:**



క్యాన్సర్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పునీత జోసెఫ్ తెలుగు మీడియం ప్రిన్సిపల్ రెవ ఫాదర్ సుధాకర్ అన్నారు. కడప అపోస్తలిక పాలన అధికారి మోస్ట్ రెవ్ డా.శ్రీశ్రీశ్రీ గాలి బాలి తండ్రి ఆదేశాల మేరకు మల్టీ పర్పస్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ రెవ ఫాదర్ బాలరాజు ఆధ్వర్యంలో మంగళవారం మరియాపురంలోని తెలుగు మీడియం హైస్కూలులో కడప జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ డా.సుబ్బరాయుడు, శ్రీధర్ పర్యవేక్షణలో విద్యార్థులకు వివిధ రకాల క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ఓ ప్రాణాంతకమైన వ్యాధని చెడు వ్యసనాలకు దూరంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్యామల, వసంత, బాలశౌరి, మరియన్న, ప్రసాద్, యుగప్ప తదితరులు పాల్గొన్నారు.